తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్

శనివారం 13 సెప్టెంబర్ 2025 | పేజీలు : 08



Follow :

### ఆదివాసీ కోయ సంస్కృతి, సంప్రదాయాల ప్రకారం..

# సమ్మక్క, సారలమ్మ గద్దెలు అభివృద్ధి చేస్తాం

- మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- మేడారం జాతర అభివృద్ధిపై మంత్రుల రివ్యూ సమావేశం
- సమగ్రంగా సమీక్షించి సూచనలు అందజేసిన మంత్రులు

**హైదరాబాద్ సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :** ఆసియా ఖండంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన సమ్మక్క, సారలమ్మ జాతరను మరింత విస్తృతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందు కదులుతుంది. ఆదివాసీ కోయ సంస్కృతి సంప్రదాయాలు, మనోభావాలకు అనుగుణంగా ఆధునీకరణను చేపడుతున్నామని రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు ఆధునీకరణకు సంబంధించిన మాస్టర్ ప్లానుపై శుక్రవారం సచివాలయంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారిక కార్యాలయంలో పంచాయితీరాజ్ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎస్.సి. అభివృద్ధి మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరామ్ నాయక్ సమీక్షించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధునీకరణ పనులకు తుది ఆమోదం తెలిపిన తరువాత తక్షణమే పనులు ప్రారంభించి వంద రోజుల్లో పూర్తయ్యేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులకు మంత్రులు సూచించారు. భక్తులకు మరింత సౌకర్యవంతంగా ఉండేలా చేపట్టే ఆధునీకరణ పనుల్లో గిరిజనుల సాంప్రదాయాలను ప్రతిబింబించేలా ఉండాలని ఆదేశించారు. పనుల్లో ఆదివాసీ కోయ సాంప్రదాయం స్పష్టంగా కనిపించాలని, అందుకు సంబంధించిన విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే మేడారం ఆలయాలకు సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారని గుర్తు చేశారు. వచ్చేవారంలో ముఖ్యమంత్రి స్వయంగా క్షేత్రస్థాయి పరిశీలనకు వస్తున్నందున తగు ప్రణాళికలు, సమాచారంతో సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో పార్లమెంట్ సభ్యులు బలరామ్ నాయక్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



### కస్టమర్ల కోసం జోయాలుక్కాస్

# మరో మైలురాయి

**రెండో షోరూమ్ కూకట్‌పల్లిలో ప్రారంభానికి విచ్చేసిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కార్పొరేటర్ రోజా రంగారావు**



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 12(జనంసాక్షి):** జోయాలుక్కాస్ వారి కూకట్‌పల్లిలోని రెండవ షోరూంలో ప్రపంచ స్థాయి ఆభరణాలను అనుభవించండి కూకట్‌పల్లి, ప్రపంచంలోని అభిమాన ఆభరణాల వ్యాపారి జోయాలుక్కాస్, శుక్రవారం కూకట్‌పల్లిలో తమ రెండవ మరియు సరికొత్త షోరూమ్‌ను ప్రారంభించడం ద్వారా మరొక మైలురాయిని చేరుకున్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం ఒక కన్నుల పండుగగా జరిగింది, దీనికి ప్రముఖులు, సెలబ్రిటీలు మరియు జోయాలుక్కాస్ గ్రూప్ సీనియర్ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా, ప్రారంభ ఆఫర్ వ్యవధిలో ప్రతి కొనుగోలుపై ప్రతి కస్టమర్‌కు ఒక ఖచ్చితమైన ఉచిత బహుమతి లభిస్తుంది. ప్రారంభోత్సవం సందర్భంగా జోయాలుక్కాస్ గ్రూప్ ఛైర్మన్ డాక్టర్ జాయ్ అలుక్కాస్ మాట్లాడుతూ, "కూకట్‌పల్లిలో మా రెండవ షోరూమ్‌ను ప్రారంభించడం మరియు ప్రపంచ స్థాయి ఆభరణాలు మరియు కస్టమర్ సేవ యొక్క మా వారసత్వాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడం మాకు గర్వంగా ఉంది. ప్రతి కొత్త ప్రారంభోత్సవం ప్రపంచాన్ని అలంకరించే మా దృష్టిని బలోపేతం చేస్తుంది మరియు మా నమ్మకమైన కస్టమర్‌ల విశ్వాసం మరియు ప్రేమను ప్రతిబింబిస్తుంది. జోయాలుక్కాస్ యొక్క అసమానమైన శోభను అనుభవించడానికి షోరూమ్‌ను సందర్శించమని మేము అందరినీ ఆహ్వానిస్తున్నాము." అన్నారు. జోయాలుక్కాస్ కూకట్‌పల్లి షోరూమ్ ఇప్పుడు సాధారణ ప్రజల కోసం తెరవబడింది, వినియోగదారులు వారి అత్యుత్తమ సేకరణలను అన్వేషించడానికి మరియు ఒక అసాధారణమైన షాపింగ్ ప్రయాణాన్ని ఆస్వాదించడానికి స్వాగతం పలుకుతోంది.

# దాడి కేసులో మూడు సంవత్సరాల జైలు

**కొడంగల్, సెప్టెంబర్ 12 (జనం సాక్షి):** శుక్రవారం మొదటి తరగతి మెజిస్ట్రేట్ శ్రీరామ్ క్రైమ్ నెంబర్ 46/2019లో శిక్షలు విధించారు. బండి సాయప్పకు మూడు సంవత్సరాల సాధారణ జైలు శిక్షతో పాటు రూ. 500 జరిమానా, మిగిలిన ఏడుగురికి ఒక్కొక్కరికి రూ. 500 జరిమానా విధించారు. ఈ కేసు 2019 ఏప్రిల్ 15న బెరకోటి సాయప్ప ఫిర్యాదు మేరకు నమోదైంది. అతని తమ్ముడు బెరకోటి మల్లప్పను, పర్సాపూర్ గ్రామానికి చెందిన బండి సాయప్ప, అబ్దుల్ అప్ప, తిరుమలప్ప, బొట్టు తిరుమలప్ప, బొట్టు సాయప్ప, ఊరు అబ్దుల్ అప్ప, బొట్టు మల్లమ్మ, ఊరు హనుమమ్మలు కలిసి దాడి చేశారు. మల్లప్ప తమ కూతురితో ప్రేమలో ఉన్నాడని, ఆమెకు వచ్చిన సంబంధాలను చెడగొడుతున్నాడని ఆరోపిస్తూ, వాటర్ పైపుతో కొట్టడంతో రక్తస్రావం అయింది. ఈ ఘటనపై బెరకోటి సాయప్ప ఫిర్యాదు చేయగా, అప్పటి ఎస్సై శేఖర్ గౌడ్ కేసు నమోదు చేసి, దర్యాప్తు నిర్వహించి, కొడంగల్ కోర్టుకు చార్జ్‌షీట్ సమర్పించారు. ఏపీపీ అభినయ్ సహకారంతో వాదప్రతివాదాలు జరిగి, ఈ రోజు తీర్పు వెలువడింది. కొడంగల్ ఎస్సై సత్యనారాయణ, కోర్టు కానిస్టేబుల్ రమేష్ ఈ శిక్ష విధించడంలో కీలక పాత్ర పోషించారు.

### గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి

- చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి
- గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట

మెయిన్‌లో

# శేరిగూడా పవన్ హెచ్పీ బంక్ పెట్రోల్‌లో నీళ్లు

### మొరాయించిన బ్రేజా కారు ఇంజిన్

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :** ఇబ్రహీంపట్నం పరిధి శేరిగూడ శ్రీఇందు కాలేజ్ సమీపంలో ఉన్న పవన్ పెట్రోల్ బంక్ పెట్రోల్లో నీళ్లు కలిశాయని వాహనదారులు ఆందోళనకు దిగారు. రాత్రి పెట్రోల్ కొట్టించగా నీళ్లు కలవడంతో బ్రేజా కారు ఇంజిన్ పడయినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. బాధితులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి.. శేరిగూడ సమీపంలో ఉన్న పవన్ పెట్రోల్ బంక్‌లో గురువారం రాత్రి బ్రీజా కారులో మేడిపల్లి గ్రామానికి చెందిన మహేష్ పెట్రోల్ పోయించుకున్నాడు. శుక్రవారం కారు స్టార్ట్ కాకపోవటంతో మెకానిక్‌కి కారుని చూపించాడు. కారు పెట్రోల్ ట్యాంక్‌లో నీరు చేరటంతో కారు ఇంజన్ చెడిపోయింది అని మెకానిక్ చెప్పాడు. దీంతో శేరిగూడ పెట్రోల్ పంపు సిబ్బందితో బాధితుల శు




క్రవారం వాగ్వివాదానికి దిగారు. గతంలో అనేక సార్లు ఇదే పెట్రోల్ పంపుపై ఆరోపణలు వచ్చాయి. ఎన్నోమార్లు బాధితులు కేంద్ర పెట్రోలియం శాఖ, జిల్లా కలెక్టర్‌కు, డీఎస్ఓకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్న ఆరోపణలున్నాయి. బంక్ సిబ్బంది వాహనాల్లో నీళ్లు కలిసిన పెట్రోల్ పోస్తుండడంతో, ఇంజిన్‌లు పూర్తిగా పాడవుతున్నాయని కొందరు మండిపడుతున్నారు. దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

### హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్

# ఎంతో మందికి స్ఫూర్తి ప్రదాత

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :** హెూప్ ఫౌండేషన్చైర్మన్, రాష్ట్ర హాకీ అధ్యక్షుడు కొండా విజయ్ కుమార్ అనేక సేవా కార్యక్రమాలను చేపడుతూ గొప్ప సామాజికవేత్తగా ఎదుగుతున్న తీరు ఎంతోమందికి స్ఫూర్తి దాయకమని రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. ఈ మేరకు కొండా విజయ్ కుమార్ జన్మదిన వేడులను పురస్కరించుకొని శుక్రవారం చందాన గర్ గంగారంలోని హెూప్ ఫౌండేషన్ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ హాజరయ్యారు. ఇందులో భాగంగా కొట్టా విజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరం నిర్వహించారు. ఇందులో 110 మంది స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయగా వారికి అరికెపూడి తన చేతులమీదుగా సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. అనంతరం 10వ తరగతి విద్యార్థిని నక్క రిషితకు రూ.1లక్ష రూపాయల చెక్కును ఆయన చేతులమీదుగా అందచేశారు. అనంతరం పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... హెూప్ ఫౌండేషన్ చైర్మన్ విజయ్ కుమార్ తమ ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు ఎంతోమందికి మేలు చేయ



డంతో పాటు జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవడానికి, రాలించడానికి హితోదికగా తోడ్పాటునందిస్తున్నా అన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానంచేసి ఆపదలో ఉన్న అభాగ్యులకు ప్రాణ దాతలు కావాలని, అదేవిదంగా కొండా విజయ్ కుమార్‌ను స్ఫూర్తిగా తీసుకోని సామాజిక సేవా కార్యక్రమాలు చేపడితే చాలా బాగుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగదీశ్వర్ గౌడ్, రాగం నాగేందర్ యాదవ్, లయన్స్ క్లబ్ హెూప్ ఫౌండేషన్ సభ్యులతో పాటు అరికెపూడి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తులసి రమణా చార్యులను సత్కరించిన ఆలయం బృందం



**మల్కాజిగిరి, సెప్టెంబర్12 (జనంసాక్షి):** మల్కాజిగిరి ఈస్ట్ ఆనంద్ బాగ్ నివాసి కవి రచయిత ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం అర్చకులు గా విధులు నిర్వహిస్తున్న తులసి వెంకట రమణా చార్యులు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పిహెచ్ డి పరిశోధన పూర్తి చేసి డాక్టరేట్ పొందిన తులసి వెంకట రమణా చార్యులను ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎబి రవీంద్ర రెడ్డి, ప్రధానార్చకులు ముడుంబై వేంకట రమణా చార్యులు ఆలయ క్లార్క్ సంద్ర సుధాకర్ ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సానాధి శంకర్ దేవాలయంలో ప్రత్యేక పూజలు అనంతరం డాక్టర్ తులసి వెంకటరమణాచార్యులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు వెంకటాచారి, శ్రీనివాసాచారి, బాలు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

- రాష్ట్ర విద్యాశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ కు వినతి



**కేశంపేట, సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :** మండల పరిధిలోని కొత్తపేట గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని గ్రామ మాజీ సర్పంచ్, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్లూరి జగదీశ్వర్ రాష్ట్ర విద్యాశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ నవీన్ నికోలాస్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో 5 అదనపు తరగతి గదులు, డైనింగ్ హాల్, కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం 95 లక్షల నిధులను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కడ్తాల శ్రీధర్ పాల్గొన్నారు.

## శామీర్ పేట్ పెద్ద చెరువు అలుగు పారడంతో స్థానికుల సంబరాలు

**శామీర్ పేట్ (జనంసాక్షి):** శామీర్ పేట్ పెద్ద చెరువుకు జలకళ సంతరించుకుంది. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు, ఎగువ నుండి వస్తున్న వరదలతో శామీర్ పేట్ పెద్ద చెరువు అలుగులు పారుతుంది. గురువారం రాత్రి కురిసిన వర్షానికి శామీర్ పేట్ పెద్ద చెరువు అలుగు పారింది. శామీర్ పేట్ పెద్ద చెరువు అలుగు పారు తుండడంతో కట్టమైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ మ్యాకల మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం శామీర్ పేట్ గ్రామం నుండి ఘట్టం కుండను డప్పు చప్పుల్లతో ఊరేగింపుగా కట్ట మైసమ్మ ఆలయం వరకు ర్యాలీగా తీసుకువెళ్లారు. మొదట గా కట్ట మైసమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చెరువు అలుగు వద్ద గంగమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామస్తులు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్య క్రమంలో స్థానిక నాయకులు కిషోర్ యాదవ్, రమేష్, కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.



# అమరుల త్యాగాలను స్మరించుకుందాం - సిపిఐ



**అబ్దుల్లాపూర్ మెట్, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** నిజాం నిరంకుశ పాలనకు, భూస్వామ్య అధిపత్య భావజాలానికి వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరులను స్మరించుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అబ్దుల్లాపూర్ మెట్ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్, సిపిఐ మాజీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్ పిలుపునిచ్చారు. సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా రావి నారాయణ రెడ్డి ఫేజ్-1లో జరిగిన కార్యక్రమంలో ప్రధాన అతిథులుగా వీరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జెండాను ఆవిష్కరించారు. అజ్మీరా హరిసింగ్ నాయక్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా హైదరాబాద్ సంస్థానంలోని తెలంగాణ ప్రజలు నిజాం రాచరిక పాలన కింద నలిగిపోయారని, ఆ సమయంలో కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సాయుధ పోరాటం ప్రారంభమై వేలాది గ్రామాలు విముక్తి పొందాయని, లక్షల ఎకరాల భూములు రైతులకు అందాయని గుర్తు చేశారు. సాయుధ పోరాట ద్వారానే నిజాం పాలన ముగిసిందని, ఆ పోరాట అమరుల త్యాగాలు నేటికీ ప్రజలకు మార్గదర్శకాలని అన్నారు. ప్రజల హక్కుల సాధన కోసం ప్రతి ఇంటా సిపిఐ జెండా ఎగరాలని ఆయన పిలుపునిచ్చారు. భూమిలేనివారికి భూమి, నీరు, పేదలకు కూడు-గూడు-బట్ట-ఉపాధి వంటి మౌలిక వసతులను ప్రభుత్వం కల్పించాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు, మాజీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, మండల సహాయ కార్యదర్శి కేతరాజు నరసింహ, మాసయ్య, కలమంద కాసిం, కురుమయ్య, అనుష, స్వామి, బాలపీర్, బాల్ ఎల్లయ్య, కాశయ్య, శ్రీను, చిన్నమ్మ, పద్మ, పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యంతో బంజారా కాలనీ మునక

- వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించిన
- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** గురువారం కురిసిన భారీ వర్షానికి హయత్ నగర్ డివిజన్ లోని బంజారా కాలనీ వరద నీటితో మునిగిపోవడం తో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి బంజారా కాలనీ లోని నీట మునిగిన ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్టర్లు సరైన సమయంలో వరద నీటి కాలువల నిర్మాణ పనులు చేపట్టకపోవడం వల్ల వర్షాలు పడినప్పుడల్లా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు అన్నారు. హయత్ నగర్ లోని మునుగనూర్ కల్వర్ట్ వద్ద నుండి అంబర్పేట్ అవుట్ లెట్ వరకు దశల వారీగా దాదాపు రెండు కిలోమీటర్ల మేర వరద నీటి కాలువ నిర్మాణం చేపట్టినప్పటికీ కేవలం 100 మీటర్ల వరద నీటి కాలువ నిర్మాణ పనులు పూర్తి కాకపోవడంతో వర్షాలు పడినప్పుడల్లా బంజారా కాలనీవాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ఇప్పటికైనా వర్షాలు తగ్గిన వెంటనే మిగిలి ఉన్న వరద నీటి కాలువ నిర్మాణ పనులు పూర్తయ్యే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. హయత్ నగర్ డివిజన్ కు ముఖ్యంగా వర్షాలు పడినప్పుడల్లా బి.యన్.రెడ్డి డివిజన్ నుంచి వరద నీరు వస్తుందని గతంలో వరద నీరు హయత్ నగర్ డివిజన్ లోని బాతుల చెరువు లోకి వెళ్లే విధంగా కనెక్టివిటీ ఉండేదని, బి.యన్.రెడ్డి డివిజన్ లోని వరద నీటి పైప్ లైన్ నిర్మాణం చేపట్టి బాతుల చెరువుకు సంబంధించి వరద నీటి కాలువకు కనెక్టివిటీ చేయకపోవడం వల్ల, వర్షాలు పడినప్పుడల్లా వరద నీరు - వరద నీటి కాలువలోకి వెళ్లకుండా రోడ్లపై ప్రవహిస్తుందని వారు తెలిపారు. హయత్ నగర్ డివిజన్ లోని పలు కాలనీలు నీట మునగడం జరుగుతుందని వారు వివరించారు. బి.యన్.రెడ్డి నుంచి వచ్చే వరద నీరు బాతుల చెరువులోకి వెళ్లే విధంగా అధికారులతో కలిసి ప్రణాళికను కూడా రూపొందించడం జరిగిందని, వీలైనంత త్వరగా వరద నీటి కాలువ నిర్మాణ పనులు ప్రారంభించడం జరుగుతుందని వారు తెలిపారు. కొద్ది రోజు లలో హయత్ నగర్ డివిజన్ లోని బంజారా కాలనీ, బృందవాన్ కాలనీ, శివాజీ నగర్, పరిసర కాలనీ వాసులకు వరద నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వారు ఆశిస్తున్నారు.

## బాధిత కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కు

- భాదిత కుటుంబ సభ్యులలో ఒకరికి చిట్టినాడ్ ఫ్యాక్టరీలో ఉద్యోగం
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూరు సెప్టెంబర్ 12(జనంసాక్షి):** తాండూరు మండలం సంగెంకలాన్ గ్రామంలో దిడ్డి వాగు దాటుతుండగా గల్లంతై, మృతి చెందిన మొగులప్ప కుటుంబ సభ్యులను పరామర్శించి, తక్షణమే బాధిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరుపున రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కను ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అందజేశారు. సంఘటనకు గల కారణాలను స్థానిక నాయకుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం దిడ్డివాగుపై వర్షకాలంలో రైతులకు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తడంతో చిట్టినాడ్ ఫ్యాక్టరీ యాజమాన్యంతో చర్చించి బ్రిడ్జి నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించే విధంగా చూడాలని ఫ్యాక్టరీ యాజమాన్యంకు ఆదేశించారు.. మల్కాపూర్ నుండి సంగెంకలాన్ వరకు రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందని, ఈ రోడ్డు పనులు పూర్తి అయితే సంగెంకలాన్ గ్రామంలో ఉన్న రెండు వాగులకు బ్రిడ్జి నిర్మాణం పూర్తవుతుందని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. .ఎక్స్‌గ్రేషియాతో పాటు భాదిత కుటుంబ సభ్యులలో ఒకరికి చిట్టినాడ్ ఫ్యాక్టరీలో ఉద్యోగంతో పాటు ప్రభుత్వం నుండి రైతుభీమా, తక్షణమే ఇందిరమ్మ ఇళ్ళు కూడా మంజూరు చేస్తామని బాధిత కుటుంబానికి భరోసా కల్పించారు. ఎమ్మెల్యే వెంబడి డీసీసీబీ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, పార్టీ అధ్యక్షులతో పాటు సీనియర్ నాయకులు, అధికారులు ఉన్నారు.



## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ



**శామీర్ పేట్ (జనంసాక్షి):** తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని దేవర యాంజాల్‌లోని మండల పరిషత్ పాఠశాలకు బంజారా హిల్స్ రోటరీ క్లబ్ అధ్యక్షురాలు శ్రీమతి గోదావర్తి నీరజ ,సభ్యులు యనమండ్ర యశోద ,సెయింట్ పీటర్స్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ టీ.సరోజ విచ్చేసి విద్యార్థులకు నోట్‌బుక్‌లు, స్టేషనరీ సామగ్రి మరియు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు కల్యాణి ,మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఆర్టీఏ సభ్యులు భీమిడి జైపాల్ రెడ్డి ,శ్రీ సీతారామ స్వామి దేవస్థానం చైర్మన్ పేండం లక్ష్మీ నారాయణ ,మాజీ ధర్మకర్త పట్నం నర్సింహా రెడ్డి ,ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మరియు పాఠశాల యాజమాన్యం రోటరీ క్లబ్ అధ్యక్షురాలు గోదావర్తి నీరజకి, సభ్యు లకు కృతజ్ఞతలు తెలిపారు.

# మల్కాజిగిరి రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని బోడుప్పల్‌కు తరలించవద్దు

- సమీకృత భవనంలో కార్యాలయం తరలింపుపై అభ్యంతరం
- డాక్యుమెంట్ రైటర్ వెల్ఫేర్ అసోసియేషన్ విజ్ఞప్తి



**మల్కాజిగిరి,సెప్టెంబర్ 12(జనంసాక్షి):** మల్కాజిగిరి రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని బోడుప్పల్‌కు తరలించాలన్న రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ మల్కాజిగిరి డాక్యుమెంట్ రైటర్ వెల్ఫేర్ అసోసియేషన్, న్యాయవాదులు తమ షాపులను స్వచ్ఛందంగా మూసి వేసి సంయుక్తంగా నిరసన చేపట్టి సబ్ రిజిస్టార్ కు వినతి పత్రాన్ని అందజేసి తమ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి నరేష్ బాబు మాట్లాడుతూ, మల్కాజిగిరి సబ్ రిజిస్టర్ కార్యాలయం సొంత భవనంలో ఉన్నందున కార్యాలయాన్ని తరలి ంచడం సరికాదని,దీనివల్ల తమ జీవనోపాధి దెబ్బతింటుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వం చేపట్టిన సమీకృత నూతన భవనంలో కాప్రా, ఘట్‌కేసర్, నారపల్లి, ఉప్పల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలతో పాటు మల్కాజిగిరి కార్యాలయాన్ని కూడా తరలించాలని నిర్ణయించారు. ఈ నిర్ణయం తమ జీవితాలను రోడ్డున పడేస్తుందని డాక్యుమెంట్ రైటర్లు, న్యాయవాదులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యాలయంపై 40 మంది డాక్యుమెంట్ రైటర్లు, న్యాయవాదులు, వారి కుటుంబాలతో కలిపి మొత్తం 200 మంది ఆధారపడి ఉన్నారని తెలిపారు.ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంలో మల్కాజిగిరి కార్యాలయాన్ని చేర్చవద్దని, వాజ్?పేయీ నగర్‌లో ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ భవనంలోనే కార్యాలయం కొనసాగేలా చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డాక్యుమెంట్ రైటర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, ఉపాధ్యక్షులు వంశీ సుందర్, మహిళా అధ్యక్షురాలు కుమారి, ట్రెజరర్ ఈశ్వర్, కోశాధికారి నజీర్, న్యాయవాదులు రంజిత రామ్ రెడ్డి, రమణమూర్తి, ఫారోక్, శ్రీధర్ నాయుడు, కృష్ణ, పాండియన్, రూప, సుధీర్, చింటూ అలియాస్ రాజశేఖర్, కృష్ణ చలాన్, ఉడత నవీన్, జనార్దన్, దుర్గాభవాని రాజు, వైశ్య శ్రీను, సాయి శ్రీనివాస్, శ్రీకర్, సంతోష్ జైన్, సుమన్, నన్ను, ఉపేందర్ రెడ్డిలతో పాటు వాజ్?పేయీ నగర్ బస్తీ వాసులు చర్లపల్లి మనోజ్ చారి, రందీర్ యాదవ్, సంతోష్ యాదవ్ పాల్గొన్నారు.

# ప్రజలతో మమేకం కండి

## ఎస్పీ నారాయణ రెడ్డి



**కోట్ పల్లి సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** పోలీసులు ప్రజలతో మమేకమై ఫ్రెండ్లీగా పని చేయాలని ఎస్పీ నారాయణ రెడ్డి సూచించారు. శుక్రవారం ఆయన కోట్ పల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు, స్థానిక ఎస్ఐ శైలజ కు పలు సూచనలు చేశారు. ఎట్టి పరిస్థితుల్లో కేసులను పెండింగ్‌లో ఉంచరాదన్నారు. నేరం చేసిన వారు తప్పించుకోకుండా దర్యాప్తు చేయాలన్నారు. పోలీసు వ్యవస్థ పట్ల ప్రజలకు నమ్మకం కలిగేలా చేరువ కావాలన్నారు. యువత భవిష్యత్తు నాశనం చేసే గంజాయి ఇతర మాదకద్రవ్యాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిందితులను గుర్తించి వారి పై పీడీ చట్టం కింద కేసులు నమోదు చేయాలని సూచించారు. మైనర్ బాలికలపై అగత్యాలను అరికట్టడానికి ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు.సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకొని అవసరం ఉన్న సమయంలో ఉపయోగించాలన్నారు. నేరాల నియంత్రణకు మందస్తు ప్రణాళిక రూపొందించుకొని అందుకు అనుగుణంగా పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. నిత్యం వాహనాల తనిఖీ చేయాలని బ్లూ కోల్ట్స్ పెట్రోల్ కారు విధులు నిర్వహించేవారు విజిబుల్ పోలీసింగ్ చేయాలన్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే అదుపులోకి తీసుకుని పూర్తి సమాచారం సేకరించాలని ఆదేశించారు. అక్రమ రవాణా, వ్యాపారులపై నిఘ పెట్టాలన్నారు. సమస్యలు సృష్టించే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని, అవసరమైతే రౌడీ షీట్స్ ఓపెన్ చేయాలని తెలిపారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ తనిఖీలో వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, ధరూర్ సీఐ రఘు రాములు, ఎస్ఐ శైలజ తదితరులు ఉన్నారు.

# మృతురాలి కుటుంబ సభ్యులకు అర్థిక చేయుత



**తాండూరు సెప్టెంబర్ 12(జనంసాక్షి):** యాలాల మండలం దేవనూర్ గ్రామానికి చెందిన లింగామంతుల సరస్వతి(55) స్వర్గస్తులయ్యారు.ఈ విషయం బివిజీ పౌండేషన్ వ్యవస్థా పకులు డాక్టర్ సంపత్ కుమార్ దృష్టికి దేవనూర్ గ్రామానికి చెందిన యువకులు తీసుకేళ్ళారు. దీంతో డాక్టర్ సంపత్ కుమార్ మృతురాలు (సరస్వతి) కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా వారి కుటుంబానికి ఇక ముందు కూడ సహాయా సహకారాలకై నేను ముందుంటానని భరోసా కల్పించారు. నిరుపేద కుటుంబాలకు తన వంతు ఆర్థిక సహాయం చేస్తు వారి కుటుంబ సభ్యులకు నేనున్నానంటూ భరోసా ఇస్తున్న సంపత్ కుమార్ కు తల పెట్టి న అన్ని రంగాలలో ఉన్నత స్థాయిలో ముందుకు ఎదుగాలని ఇలాంటి ఏన్నో కుటుంబల ఆశీస్సులు ఎల్లా వేళల సంపత్ కుమార్ కి ఉంటాయని సరస్వతి కుటుంబ స భ్యులు , మరియు దేవనూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధుల నాయకుల డాక్టర్ సునీత సంపత్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.


# రామచంద్ర రావు ను కలిసిన బిజెపి నేతలు



**కేశంపేట్, సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షు లు రామ చంద్ర రావు ను మండల పరిధిలోని కొత్తపేట గ్రామ బిజెపి నాయ కులు పాలాది శ్రీనివాస్, తట్టేపల్లి నరసింహ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రామచంద్ర రావుకు శుభాకాం క్షలు తెలియజేసి శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహాన్ని బహరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ఎస్ ప్రచారకులు అందె శ్రీరాములు, బీజేపీ నాయకులు వెన్నచెడ్ రాము,, టిపియుఎస్ అనుపాటి మల్లికార్జున్ పాల్గొన్నారు.

# మమ్మోగ్రఫీ టెక్నాలజీ తీసుకొచ్చిన ఫ్యుజిఫిల్మ్ ఇండియా

**ఖైరతాబాద్, సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :** హెల్త్ కేర్ టెక్నాలజీలో అగ్రగామి సంస్థ అయిన ఫ్యుజిఫిల్మ్ ఇండియా సంస్థ నిజామాబాద్‌లోని విశ్వం డయా గ్నస్టిక్స్ సెంటర్లో తమ అత్యాధునిక అమ్యులెట్ ఇన్నోవాలిటీ ఫుల్ ఫీల్డ్ డిజిటల్ మమ్మోగ్రఫీ (ఎఫ్ఎఫ్ఎఎం) వ్యవస్థను తీసుకొచ్చినట్లు ఫ్యూజి ఫిల్మ్ ఇండియా మెడికల్ సిస్టమ్స్ డివిజన్ బిజినెస్ ఎడ్వైజర్ షున్సుకె హొూండా శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీని ద్వారా టైర్-2 నగరాల్లోని మహిళలకు కూడా వ్యాధులను ముందుగా గుర్తించే అవకాశాన్ని, అ త్యాధునిక స్క్రీనింగ్ టెక్నాలజీలను కల్పించడంలో ముందడుగు వేసిందన్నారు. విశ్వం డయాగ్నస్టిక్స్ సెంటర్ ఎండీ, పెరిడాంటిస్ట్ డా.రాసా విజయ్ మాట్లాడుతూ ఫ్యుజిఫిల్మ్ భాగస్వామ్యంతో తమ ప్రాంతానికి అంతర్జాతీయ స్థాయి రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలను తీసుకు రాగలిగామని అన్నా రు.



# మెగా యుజ్డ్ కార్స్ , ఎక్స్ఛేంజి మేళను ప్రారంభించిన అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి



**నిజాంపేట్ సెప్టెంబర్ 12( జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాం పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ మెయిన్ రోడ్డులో హర్ష టొయోట వారు శుక్రవారం నూతనంగా ఏర్పాటు చేసిన మెగా యుజ్డ్ కార్స్ , ఎక్స్ఛేంజి మేళ ను ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన నిజాం పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్‌లోని NIRD గ్రామీణ సాంకేతిక పార్క్‌కు అరిస్టాటిల్ PG కళాశాల పరిశ్రమల సందర్శనలి



**మొయినాబాద్ సెప్టెంబర్ 12( జనంసాక్షి):** అరిస్టాటిల్ PG కళాశాల తరఫున విద్యార్థులకు ప్రాయోగిక పరిజ్ఞానం కల్పించే ఉద్దేశంతో రాజేంద్రనగర్‌లోని NIRD (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్) గ్రామీణ సాంకేతిక పార్క్‌కు పరిశ్రమల సందర్శన విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో 46 మంది విద్యార్థులు మరియు 7 మంది అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ పరిశ్రమల సందర్శనను కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎల్. శ్రీనివాస్ రెడ్డి గారి ఆధ్వర్యంలో, వారి పూర్తి సహకారంతో నిర్వహించారు. విద్యార్థుల ప్రాయోగిక పరిజ్ఞానాన్ని పెంచే దిశగా ఇది ఒక గొప్ప అవకాశం అని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. ఎల్. శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ: విద్యార్థులు పుస్తకాల పరిధిలోనే మిగిలిపోకుండా, వాస్తవ ప్రపంచాన్ని అనుభవించాలి. ఈ తరహా పరిశ్రమల సందర్శనలు వారికి విజ్ఞానాన్ని పెంచే మార్గం. గ్రామీణ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా దేశ అభివృద్ధిలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకం." విద్యార్థులు పార్క్‌లోని వివిధ గ్రామీణ సాంకేతికతలతో పాటు, పునరుత్పాదక ఇంధన వనరులు, సస్టైనబుల్ వ్యవసాయ పద్ధతులు, గ్రామీణ అభివృద్ధికి అనువైన పరిష్కారాల గురించి ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం పొందారు.

# రోడ్డు ప్రమాదాలకు నివారణ చర్యలు తీసుకుంటాం

## ఏసీపీ వెంకట్ రెడ్డి



**శామీర్ పేట్ (జనంసాక్షి):** శామీర్ పేట్ లోని రాజీవ్ రహదారులపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణకై స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం ట్రాఫిక్ ఏసిపి వెంకట్ రెడ్డి సందర్శించారు. రోడ్డు ప్రమాదాల నివారణ పై చర్యలు తీసుకునేంతవరకు వాహన దారులు జాగ్రత్తలు తీసుకోవాలని ట్రాఫిక్ ఏసిపి అన్నారు. వాహనదారులు సహకరిస్తేనే రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు. రాజీవ్ రహదారిపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటామని ఏసిపి తెలిపారు. వాహనదారులు కూడా జాగ్రత్తగా వాహనాలు నడపాలని, యూటర్న్ చేసేటప్పుడు నిదానంగా వెళుతూ జాగ్రత్తలు పాటిస్తూ వాహనాన్ని నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట్ సీఐ శ్రీనాథ్, మేడ్చల్ ట్రాఫిక్ సిఐ మధుసూదన్, తూంకుంట మున్సిపల్ సిబ్బంది, స్థానిక నాయకులు పవన్, శివలు పాల్గొన్నారు.

## ఆశీర్వాద్ మసాలా నూతన టీవీసీలో ప్రముఖ హీరో నాని

**ఖైరతాబాద్, సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :** నేచురల్ స్టార్ నాని నటించిన 'దమ్ముమీదే, స్టార్ మీరే' పేరు తో నూతన ప్రచార కార్యక్రమాన్ని ఐటిసి ఆశీర్వాద్ మసాలా ప్రారంభించిందని ఐటీసీ లిమిటెడ్ వద్ద స్పైసెస్, ఫుడ్స్ డివిజన్ బిజినెస్ హెడ్ పి యూష్ మిశ్రా శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్ర తెలంగాణ వాసుల జంట అభిరుచులు దమ్దార్ ఆహారం, సినిమాను వేడుక జరుపుతోన్న, ఈ ప్రచారం గృహిణులను లక్ష్యంగా చేసుకుంటుందని అన్నారు. సూపర్ స్టార్ గుర్తిం పుతో వారి పాకశా స్త్ర ప్రావీణ్యాన్ని ప్రశంసిస్తుం దన్నారు. ఈ ఉత్సాహం స్మార్ట్‌ఫోన్‌ల నుండి వెండితెరకు పయనిస్తోం దని, పోటీలో విజేతగా నిలిచిన వారు అసలైన సినిమా థియేటర్ ప్రకటనలలో నానితో కలిసి కనిపించనున్నారన్నారు. దమ్ముమీ దే, స్టార్ మీరే అనేది కేవలం ట్యాగ్‌లైన్ కాదని, ఇది ఒక ప్రచార ఉద్యమంగా తీర్చిదిద్దినట్టు చెప్పారు. గృహిణు లుగా ఉన్న మహిళలు గుర్తింపు కోసం అడగరు, వారు స్ఫూర్తిని స్తారని తెలిపారు. ఈ ప్రచారం తో ఆశీర్వాద్ మసాలా వారి బలం, దయ, అచం చలమైన స్ఫూర్తిపై దృష్టి సారిస్తోంద న్నారు . నిజమైన మాయాజాలం తెరపైనే కాదు, ప్రతి ఇంట్లో నూ కనిపిస్తోందని నిరూపిస్తుందని, జూన్‌లో ప్రారంభిం చినప్పటి నుండి ఈ ప్రచారం యొక్క ఏఐ ఆధారిత వాట్సాప్ బాట్ ఇప్పటికే 1 లక్ష మందికి పైగా అభ్యర్థులను ఆకర్షించిం దని అన్నారు.

## త్రీడీ ప్రింటెడ్ కమ్యూనిటీని ప్రకటించిన రిధిరా గ్రూప్

**ఖైరతాబాద్, సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :** వెల్‌నెస్ ఆధారిత రియల్ ఎస్టేట్, హాస్పిటాలిటీ రంగంలో ముందంజలో ఉన్న రిధిరా గ్రూప్, తమ ఫ్లాగ్‌షిప్ వెల్‌నెస్ ప్రాజెక్ట్ 'రిధిరా జెన్' వద్ద ప్రపంచంలోనే తొలి త్రీ డీ ప్రింటెడ్ రిసార్ట్ లివింగ్ కమ్యూనిటీని ప్రారంభించినట్లు రిధిరా గ్రూప్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ రితేష్ మస్తిపురం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సుస్థిరత, టెక్నాలజీ, సంపూ ర్ణ ఆరోగ్యాన్ని సమన్వయం చేస్తూ, భవిష్యత్తు తరాలకు అనువైన సుస్థిర లగ్జరీ జీవనానికి కొత్త ప్రమాణంను ఈ ప్రాజెక్ట్ స్థాపిస్తోందన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా హైదరాబాద్‌ను సుస్థిర లగ్జరీ రియల్ ఎస్టేట్, వెల్నెస్ రంగంలో గ్లోబల్ లీడర్గా నిలపాలన్నది రిధిరా గ్రూప్ లక్ష్యం అన్నారు.

## నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకోవాలి మర్రిపల్లి అంజయ్య యాదవ్



**యాచారం, సెప్టెంబర్ 12(జనంసాక్షి):** యాచారం మండల కేంద్రం లోని సాయి శరణం గార్డెన్ లో బిజెపి అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన సేవ పక్వాడ కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మర్రిపల్లి అంజయ్య యాదవ్ మాట్లాడుతూ సేవ పక్వాడ లో భాగంగా సెప్టెంబర్ 17 న రక్తదాన శిబిరాలు , 19న స్వచ్ భారత్, వికసిత్ భారత్ కార్యక్రమం లో భాగంగా పబ్లిక్ ప్లేసెస్ లో శుభ్రం చేయడం, 20 న దిన్ దయాల్ ఉపాధ్యాయ కి నివాళులు అర్పించాలని విభిన్నమైన కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు చేరువకావాలని కోరారు. ఇట్టి కార్యక్రమలకు కన్వీనర్ గా తాండ్ర రవీందర్ ను, కో కన్వీనర్ లు గా పత్తి రాజు, గోరిగ బీరప్ప ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి సీనియర్ నాయకులు మేకల యాదగిరి రెడ్డి ,నాగని యాదయ్య , గోగికర్ రమేష్ , గొల్లపల్లి జంగయ్య గౌడ్ , మాజి సర్పంచ్ ఆంబోజి జగదీష్ యాదవ్ , నడుకుడి కృష్ణ , గౌర లక్ష్మన్ , బొడ్డు భాషయ్య ,సాటు మల్లేష్,అచ్చి రెడ్డి ,బొక్క బాల వర్ధన రెడ్డి , నీలం రమేష్ ,పల్లపు నరేష్ , మాధం జంగయ్య , కొండా పురం నాగరాజు, గడ్డం దయాకర్ , సంగేమ్ శ్రీనాథ్ ,కుంచారం సందీప్ రెడ్డి , జపాలా శ్రీనివాస్, జపాలా నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

**మల్కాజిగిరి,సెప్టెంబర్12(జనంసాక్షి):** మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2025-26 విద్యా సంవత్సరానికి గాను కళాశాలలో మిగిలిన సీట్లకు ఈనెల 15,16 తరీకుల్లో స్పాట్ అడ్మిషన్లు జరుగుతాయి,అభ్యర్థులు ఈ చివరి అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బండి రాజు ఒక ప్రకటనలో తెలిపారు. 15,16 తేదీల్లో అభ్యర్థులు తమ అన్ని ఒరిజినల్ మరియు ఒక సెట్ జిరాక్స్ సర్టిఫికెట్స్ తో కళాశాల కార్యాలయాన్ని సంప్రదించాలని దోస్త్ కోఆర్డినేటర్ డా. అడవి రాజు తెలిపారు.

# బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

- బిసి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పలనాటి యాదయ్య

**చేవెళ్ల, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని బిసి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పలనాటి యాదయ్య డిమాండ్ చేశారు. చేవెళ్ల మండల కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం దగ్గర బీసీ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని బీసీలు జనాభాలో అధికంగా ఉన్న సమానమైన న్యాయమైన హక్కులు కల్పించాలని ఆర్డీవో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు చేవెళ్ల నియోజకవర్గం కె రామస్వామి, ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యం.ప్రభులింగం, సిపిఐ మండల కార్యదర్శి మల్గారి సత్తి రెడ్డి, బీసీ సంఘాల నాయకులు యం.సుధాకర్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రానున్న స్థానిక ఎన్నికల్లో ఎంపీటీసీ, జెడ్పిటిసి, సర్పంచుల ఎన్నికలలో ప్రతి గ్రామంలో 42% రిజర్వేషన్ ప్రకారం కోటాను కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. బీసీ బందును ప్రవేశపెట్టిన బడ్జెట్లో నిధులు కేటాయించాలని, ఆర్థికపరంగా ఆదుకోవాలని తెలియజేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కేంద్ర బీసీలకు ఇతర వర్గాలకు ఇండ్లు మంజూరులో ఇంటికి రూ.10 లక్షలు ఆర్థికపరంగా ఆదుకోవాలని వారు కోరారు. విద్యా హక్కుల చట్టం ప్రకారం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పిల్లలకు న్యాయమైన ఉచిత విద్యను అందుబాటులో తేవాలని సూచించారు. కేంద్రంలో రాష్ట్రంలో నామినేటెడ్




పోస్ట్‌లో బీసీలకు 50% రిజర్వేషన్ చేయాలని వారు కోరారు. రైతులు ఎదుర్కొంటున్న యూరియా గత 20 రోజుల నుంచి రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారికి సకాలంలో ఎరువులను అందించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షుడు యండి. మక్బూల్, మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, చేవెళ్ల నియోజకవర్గం బీసీ కన్వీనర్ పాడాటి వెంకటయ్య, కోకన్వీనర్ జీ.నరసింహులు, మొయినాబాద్ మండల సిపిఐ కార్యదర్శి కే.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలి

- టిడబ్ల్యూజెఎఫ్ రంగారెడ్డి జిల్లా మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

**తలకొండపల్లి సెప్టెంబర్ 12(జనంసాక్షి):** అనునిత్యం ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలిచి ప్రజా సమస్యల పరిష్కారానికై పాటుపడుతున్న జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టబడి ఉండాలని రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,తలకొండపల్లి మాజీ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ అన్నారు .టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా 3,వ మహాసభలను విజయవంతం చేయడానికి ఈనెల 26న మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన కందుకూరు మండలం లోని శుభం గార్డెన్ లో నిర్వహించే బహిరంగ సభ కరపత్రాన్ని శుక్రవారం రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ చేతుల మీదుగా తన నివాసంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ..సమాజంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని,ప్రతిరోజు జర్నలిస్టులు ప్రచురించే వివిధ సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులకు చేరవేస్తున్నారని అన్నారు.తెలంగాణలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని,



తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర వహించిన జర్నలిస్టులను ప్రభుత్వం విస్మరించడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు చంద్రశేఖర్,ఆమనగల్ బ్లాక్ అధ్యక్షులు దరువుల శంకర్,మహాసభ ఆమనగల్ బ్లాక్ సమన్వయ కమిటీ అధ్యక్షులు యూనుస్,సమన్వయ కమిటీ ఉపాధ్యక్షులు కాడిగే చంద్రకుమార్,గౌరవ అధ్యక్షులు రాచాలపల్లి నరసింహ, ఉపాధ్యక్షులు చప్పిడి తిరుపతి,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తావుర్యా నాయక్,విజేందర్ రెడ్డి,బుచ్చిబాబు,వీరన్నపల్లి రఘుపతి రెడ్డి, పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సంఘం సేవలు అభినందనీయం

### కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి సురేష్ బాబు

**హయత్ నగర్, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** హయత్ నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణం లో పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యం లో కళాశాల 17వ అవతరణ దినోత్సవ వేడుకలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్ బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సంఘం వారు కలశాల అభివృద్ధికై అందిస్తున్న సహకారం మరువలేనిదని వారు కొనియాడారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని కోరుతూ, సంఘ సభ్యులను వారు అభినందించారు. ఈ కార్యక్రమం లో కళాశాల స్థాయిలో వివిధ గ్రూపులలో టాపర్స్ గా నిలిచిన విద్యార్థులకు గోల్డ్ మెడల్ తో పూర్వ విద్యార్థుల సంఘం వారు సత్కరించారు. వ్యాసరచన, ఉపన్యాసం, చిత్రలేఖన పోటీలను, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ ఇందిరా, పూర్వ విద్యార్థుల సంఘ అధ్యక్షులు జలగం సందీప్, ప్రధాన కార్యదర్శి చెరుకూరి మధుకర్, సంఘ సభ్యులు సురేష్, సుజాత, రాము, వేణుగోపాల్, స్వాతి, రవితేజ, మాల్యాద్రి, శ్రీరామ్, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




## మనకు జీవం ఇచ్చే దైవాలు తల్లిదండ్రులైతే జ్ఞానాన్ని పంచే నిజమైన దైవం ఉపాధ్యాయులు

### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**నిజాంపేట్ సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** కుతుబుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహదూర్ పల్లి లోని మేకల వెంకటేష్ ఫంక్షన్ హాల్ నందు ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరి ంచుకొని శుక్రవారం నిర్వహించిన మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యా య పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మె ల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనకు జీవాన్ని ఇచ్చే దైవం తల్లిదండ్రులైత్తే,జ్ఞానాన్ని పంచే దైవం ఉపాధ్యాయులని అన్నారు. అనంతరం విద్యాబోధనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మం డల విద్యాధికారులు, జెమిని కుమారి, క్రిష్ణ, రామకృష్ణ, పీఆర్టీయూ, టీఎస్టీయూ, ఎస్టీయూ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# థ్యాంక్యూ "సై"

- అంగన్వాడీ కేంద్రంలో, సంచారజాతుల నడుమ వేడుకలు





హైదరాబాద్ (జనంసాక్షి): స్మై ఫౌండేషన్ సంస్థ స్థాపించి పదమూడు సంవత్సరాలు దాటిన సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులతో కేక్ కట్ చేయించి, రకరకాల తినుబండారాలు, నోట్ పుస్తకాలు, పలకలు, బలపాలు, ఇతర స్టేషనరీ వస్తువులు, బహుమతులు అందించారు. రోడ్ల పక్కన జీవనం సాగించే సంచారజాతుల వారితో కేక్ కట్ చేయించి, ఆహారం, బహుమతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థాపక అధ్యక్షులు డాక్టర్. వై. సంజీవ కుమార్, ఉపాధ్యక్షురాలు ఓ.పావని పాల్గొన్నారు.

# యాత్ర దానం చేసేందుకు దాతలు ముందుకు రావాలి

- ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కవిత

బోడుప్పల్ (జనంసాక్షి): ఆర్థికంగా వెనుకబడిన పేదలు, వృద్ధులు, వికలాంగులు, విద్యార్థుల కోసం యాత్ర దానం చేయడానికి దాతలు ముందుకు రావాలని ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కె కవిత కోరారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో శుక్రవారం ఆమె మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థ ఆదాయాన్ని పెంచుకునే చర్యల్లో భాగంగా ఎం డీ సజ్జనారు ఆదేశాలతో టూర్ ప్యాకేజీలు, యాత్ర దానం వంటి కార్యక్రమాలను సంస్థ అమలు చేస్తోందని తెలిపారు.స్వచ్ఛంద సంస్థలు, సేవా భావం కలిగిన నాయకులు, సామాజిక సేవలలో ఆసక్తి ఉన్న వారు పేదల కోసం తీర్థ యాత్రలు, విద్యార్థుల కొరకు విజ్ఞాన, విహార యాత్రల కొరకు యాత్ర దానం చేసే అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. బస్ యాత్రలను వారం రోజుల ముందుగానే బుక్ చేసుకోవాలన్నారు. పేదలు, వృద్ధులు, వికలాంగులు తమ జీవితంలో ఒకసారి అయినా తీర్థయాత్ర చేయాలనే ఆశతో ఎదురుచూస్తుంటారని, అలాంటి వారికి సహాయంగా ఈ యాత్ర దానం ఎంతగానో



ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సంస్థ ఆదాయం కూడా పెరుగుతుందని, అదే సమయంలో సమాజానికి ఉపయోగపడే మంచి కార్యక్రమాన్ని చేపట్టిన సంతృప్తి లభిస్తుందని పేర్కొన్నారు. దాతలు, సేవా సంస్థలు, సామాజిక సేవాపరులు ముందుకు వచ్చి పెద్ద సంఖ్యలో యాత్ర దానం చేయాలని పిలుపునిచ్చారు.

# శంకర్ పల్లి శివారులో కారు దోపిడీ - నగదుతో పరారీ

శంకర్ పల్లి సెప్టెంబర్ 12 (జనంసాక్షి): హైదరాబాద్ కు చెందిన రాకేష్ అగర్వాల్ తన వ్యాపార లావాదేవీలకు సంబంధించిన 40 లక్షల రూపాయలను వికారాబాద్ వెళ్లి తన యొక్క కస్టమర్ దగ్గర నుంచి తీసుకుని రావాల్సిందిగా రాకేష్ అగర్వాల్ వద్ద పనిచేసే ఇద్దరు వ్యక్తులను మధ్యాహ్నం సుమారు 12:30 ...1:00 సమయంలో వికారాబాద్ నుంచి 40లక్ష డబ్బులు తీసుకొని రావాసిందిగా సాయిబాబా, మణి వ్యక్తులను పంపారు.వారు డబ్బులను తీసుకొని కారులో నగరానికి తిరుగు ప్రయాణమయ్యారు. అయితే మధ్యాహ్నం సుమారు ఒకటిన్నర గంటల ప్రాంతంలో శంకరపల్లి మండలం పరిధిలోని హుస్సేన్పూర్ గ్రామ శివారు వారిని వెనకనుంచి అనుసరిస్తూ నలుగురు గుర్తు వ్యక్తులు .. షిఫ్ట్ డిజైర్ వాహనంలో వెంబడించి హుస్సేన్ పూర్ గ్రామ శివారులో నిర్మానుష్యమైన ప్రాంతంలో వాహనాన్ని అడ్డగించి, ముగ్గురు వ్యక్తులు మొహాలు మాస్క్ ధరించి బాధితుల కార్ వద్దకు వచ్చి డ్రైవర్ కళ్లలో కారం చల్లి వెనుక సీటులో కూర్చున్న సాయి బాబా అనే వ్యక్తి ని అద్దం పగలగొట్టి రాయితో దాడి చేసినాడు.. అతనిని గాయపరిచి డ్రైవర్ను కూడా గాయపరిచి 40 లక్షల రూపాయలు గల బ్యాగును రాబరీ చేసి తీసుకెళ్లారు. అయితే అలా పారిపోతున్న క్రమంలో నాలుగు కిలో మీటర్లు దాటిన తర్వాత కొత్తపల్లి గ్రామ శివారులో నేరస్తుల కారు అదుపుతప్పి పక్కనే ఉన్న కల్వర్టుకు ఢీ కొట్టి బోల్తా పడింది. వెంటనే నేరస్తులు కారులో నుంచి బయటకు వచ్చి కారును అక్కడే వదిలి డబ్బు తీసుకొని పారిపోయారు. కారు బోల్తా పడిన శబ్దం రావడంతో చుట్టుపక్కల ఇళ్లలో ఉన్న ప్రజలు సంఘటనా స్థలంలో గుమిగూడారు. దీనితో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శంకర్ప ల్లి పోలీసులు నార్సింగ్ ఏసిపి రమణ గౌడ్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. విచారణ లో



భాగంగా క్లూస్ టైమ్ ఫింగర్ ప్రింట్స్ మరియు డాగ్స్ స్క్వేర్ సహాయంతో సాక్షాధారాలు సేకరించారు. సిసిఎస్ , బృందాల సహాయంతో నేరస్తులను పట్టుకునేందుకు పోలీసులు 4 బృందాలను ఏర్పాటు చేసి గాలిస్తున్నారు. బోల్తా పడిన స్థలాన్ని పరిశీలించగా దానిలో నేరస్తులకు సంబంధించిన కొన్ని వస్తువులను మరియు కొంత నగదును గుర్తించడం జరిగింది. వాటిని సీజ్ చేసి తదుపరి విచారణకు ఉపయోగించడం జరుగుతుంది. అయితే పూర్తిగా సంఘటనను పరిశీలించిన పిదప నేరస్తులు బాధితులను వికారాబాద్ నుంచి పథకం ప్రకారం వెంబడించినట్లుగా అర్థమవుతుంది. త్వరలో నేరస్తులను అదుపులోకి తీసుకొని విచారిస్తామని శంకరపల్లి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

# సమాజాన్ని చైతన్య పరచడంలో

## జర్నలిస్టుల పాత్ర కీలకం

### డీసీసీబీ ఛైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 12(జనంసాక్షి): సమాజాన్ని చైతన్య పరచడంలో జర్నలిస్టుల పాత్ర కీలకం అని తెలంగాణ కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ వైస్ ఛైర్మన్, డీసీసీబీ ఛైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. ఈ నెల 26వ తేదిన మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరులోని శుభం గార్డెన్స్‌లో నిర్వహించతలపెట్టిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా 3వ మహాసభల పోస్టర్ను ఆయన శుక్రవారం తుర్కయంజాల్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షులు సిలివేరు యాదగిరి, కార్యదర్శి పల్లాటి జగన్, సీనియర్ జర్నలిస్టులు బోడ మణి కుమార్, వెంకటేష్, క్రాంతి, శ్రీను, వెంకటేష్ గౌడ్, ఉపేందర్, కృష్ణ, మల్లేష్, రవి పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులను సత్కరించిన

## ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 12 (జనంసాక్షి): బడ్జెట్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వారిని సత్కరించే అవకాశం తనకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నానని కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు, బీఆర్ఎస్ ఎల్పివిప్ కెపి వివేకానంద గౌడ్ అన్నారు. శుక్రవారం తెలంగాణ గుర్తింపు పొందిన అఫర్డబుల్ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రాపసా) ఆధ్వర్యంలో సూరారం లోని వివిపి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 60 ప్రైవేటు పాఠశాలలకు చెందిన 120 మంది ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మధ్యతరగతి ప్రజలు అత్యధికంగా నివసించే కుత్బుల్లాపూర్ లో బడ్జెట్ పాఠశాలల పాత్ర అత్యంత కీలకంగా ఉందన్నారు. ఇలాంటి పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వారు ఎంతో అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు. బడ్జెట్ పాఠశాలల వల్ల సామాన్యులకు అత్యున్నత విద్య అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బడ్జెట్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను సత్కరించాలనే ఆలోచన గొప్ప విషయం అన్నారు. ఉపాధ్యాయులు మరింత అంకిత దీక్షతో పనిచేసేందుకు దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమం నిర్వహించిన ట్రాపసా సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, దుండిగల్ ఎం ఈ ఓ కిషన్, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి, కోశాధికారి శ్రీకాంత్ రెడ్డి, ట్రస్మా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీకాంత్ రెడ్డి, ఆంజనేయులు, కోశాధికారి గిరిబాబు, ట్రాపసా ఛైర్మన్ కోలా వెంకటేష్, కుత్బుల్లాపూర్ అధ్యక్షులు వినోద్ జాదవ్, ప్రధాన కార్యదర్శి దయాకర్, కోశాధికారి శ్రీశైలం, సీనియర్ కరస్పాండెంట్లు నరసింహులు గౌడ్, భూపాల్ రెడ్డి, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



# కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

## వివిధ కోర్సుల్లో స్పాట్ అడ్మిషన్లు

కొడంగల్ ,సెప్టెంబర్ 12(జనంసాక్షి): ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొడంగల్ లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను వివిధ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికి స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డా.బి. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఖాళీల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. బి. ఎ ఇంగ్లీష్ మీడియం లో 30 సీట్లు, తెలుగు మీడియంలో 76 సీట్లు, బి. కాం కంప్యూటర్ అప్లికేషన్స్ లో 23 సీట్లు, బి ఎస్సీ బి.జడ్. సి బి. జడ్. సి.ఎస్ ఇంగ్లీష్ మీడియంలో 31 సీట్లు, తెలుగు మీడియంలో 30 సీట్లు, బి.ఎస్సీ యం. పి. సి , ఎం. పి. సి.ఎస్ ఇంగ్లీష్ మీడియంలో 46 సీట్లు, తెలుగు మీడియంలో 50 సీట్లు ఖాళీగా ఉన్నాయని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అర్హత ఆసక్తి గల విద్యార్థులు వివిధ ధ్రువ పత్రాలతో 15, 16 తేదీలలో సంప్రదించగలరని తెలిపారు. రిజర్వేషన్లకు అడ్మిషన్లు జరుగుతాయని తెలిపారు.



# ఉపయోగం లేని వాటర్

## ట్యాంక్ కూల్చేసిన హైడ్రా

హైదరాబాద్, సెప్టెంబర్ 12 (జనంసాక్షి): వెంగళరావు నగర్ లో నిరుపయోగంగా ఉన్న వాటర్ ట్యాంకర్ ను హైడ్రా శుక్రవారం తొలగించింది. వెంగళరావు నగర్ డి టైప్ కాలనీలో 1974 లో దీనిని నిర్మించారు. ఇలా దశాబ్దాలపాటు వెంగళరావు నగర్ కాలనీ ప్రజలకు తగు నీరందించింది. అయితే మూడు దశాబ్దాలుగా వినియోగంలో లేదు. కూలడానికి సిద్ధంగా ఉంది. ఎప్పుడు ఎవరి ప్రాణాలకు ముప్పో అనేట్టు ప్రమాదకరంగా మారింది. దీనిని భద్రంగా తొలగించమని పలుమార్లు సంబంధిత అధికారులకు కాలనీ వాసులు ఫిర్యాదు చేసారు. చివరికి హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో శుక్రవారం జాగ్రత్తగా కూల్చివేసింది. ఎలాంటి ప్రమాదానికి ఆస్కారం లేకుండా జాగ్రత్త చర్యలు తీసుకుంది. గురువారమే దగ్గరలో ఉన్న నివాసితులు ను అప్రమత్తం చేసి ఎవరికీ ఎలాంటి ఇబ్బంది లేకుండా కూల్చివేసింది. ఈ 200ల గజాల స్థలాన్ని ప్రజావసరాలకు వినియోగించే విధంగా చూస్తామని స్థానికులు తెలిపారు.



## పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**కొడంగల్, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** కొడంగల్ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఇటీవల జిహెచ్ఎం గా పదోన్నతి వచ్చిన జాకా వెంకటేశం పలువురు స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులకు టిఎమ్ఎఫ్,టిఎస్ఎఫ్ జిల్లా పక్షాన పూల మాల శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాకారం మల్లయ్య,అనిల్ కుమార్,వేణుగోపాల్,రవీందర్ గౌడ్,నామ్యానాయక్ పాల్గొన్నారు.

## రుద్రారం రైతు వేదికలో 10 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ



**కొడంగల్ ,సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలం రుద్రారం రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీపతి రెడ్డి ఆధ్వర్యంలో రైతు వేదికలో 10 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారి రైతులతో మాట్లాడుతూ యూరియా సరఫరాలో సమస్యతో రైతులు ఎరువుల దుకాణాల ఎదుట బారులు తిరకుండా ఉండేలా రైతు వేదికల్లో యూరియా అందుబాటులో ఉంచాలని ప్రభుత్వం నిర్ణయించింది అన్నారు.గ్రామంలో లోనే రైతులకు సమయానికి యూరియా అందించినందుకు రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## యూరియా కొరత లేకుండా చూస్తున్నాం


- జిల్లా వ్యవసాయ అధికారి రాజారత్నం
- రైతుల ఇబ్బంది పడాల్సిన అవసరం లేదు



**బొంరాస్ పేట, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):**యూరియా కొరత లేకుండా చూస్తున్నామని రైతులెవరు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని వికారాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి రాజారత్నం అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పలు ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు.రైతులకు సరిపడా యూరియా ప్రతి ఫర్టిలైజర్ షాపులో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఆయన వెంట ఏడిఏ శంకర్ రాథోడ్,మండల వ్యవసాయ అధికారి పోలప్ప తదితరులు ఉన్నారు.

## కల్లు కంపౌండ్లలో భద్రతా చర్యలు తప్పనిసరి : ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్

**శామీర్ పేట్ (జనంసాక్షి):** శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ ఉమ్మడి శామీర్ పేట్ మండలంలోని కల్లు కంపౌండ్ నిర్వాహకులతో శుక్రవారం రోజు సమావేశ మయ్యారు. సమావేశంలో కల్లు కంపౌండ్లలో తీసు కోవలసిన భద్రతా చర్యలపై చర్చించారు. ప్రతి కంపౌండ్‌లో తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయ్యాలని, చట్టానికి లోబడి సక్రమంగా నిర్వహించుకోవాలని నిర్వాహకులకు ఆదేశించా రు. నిర్వాహకులకు ఒక నోటీసు జారీ చేసి, పై సూచనలను తప్పనిసరిగా పాటించాల్సిందిగా స్పష్టమైన సూచనలు ఇచ్చారు .ప్రజల భద్రత, శాంతి భద్రత కాపాడడంలో శామీర్పేట్ పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలతో కలిసి పనిచేస్తారని, ప్రజల సహకారంతో మరింత సురక్షిత వాతావరణం నెలకొల్పుతామని తెలిపారు. ఇట్టి సమావేశంలో ఎస్సై శశివర్ధన్ రెడ్డి, పాల్గొన్నారు.




## కామన్ పీజీ ప్రవేశ పరీక్షలో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ విద్యార్థులకు ర్యాంకుల పంట

**హయత్ నగర్, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** హయత్ నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ లో చదివిన విద్యార్థులు కామన్ పీజీ ప్రవేశ పరీక్ష 2025 లో రాష్ట్ర స్థాయిలో మంచి ర్యాంకులు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి సురేష్ బాబు తెలిపారు. తేజశ్రీ మంగ ఎమ్మెస్సీ జువాలజీ 2వ ర్యాంకు, నాగరాజు ఏం ఎల్ ఐ ఎస్ సి గ్రంథాలయ సమాచార శాస్త్రం 23 వ ర్యాంకు, పెద్దింటి నరేందర్ ఎంఏ తెలుగు 71 వ ర్యాంకు, త్రివేణి మాస్టర్ ఆఫ్ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్మెంట్ 81 వ ర్యాంకు, సైదులు ఎంఎస్సీ భౌతిక శాస్త్రం 115 వ ర్యాంకు, సతీష్ ఎమ్మెస్సీ సైకాలజీ 145 వ ర్యాంకు, శివ ఎంఏ చరిత్ర 158, నవీన్ 162, శ్రీదేవి ఎమ్మెస్సీ కెమిస్ట్రీ 204వ ర్యాంకు, బాబు ఎంఏ ఆర్కియాలజీ- 208వ ర్యాంకు, త్రివేణి ప్రభుత్వ పాలనా శాస్త్రం 239వ ర్యాంకు, తరుణ్ ఎంఎస్సీ గణిత శాస్త్రం 263 వ ర్యాంకు, ఎం తేజశ్రీ- మాస్టర్ ఆఫ్ కామర్స్ 286 వ ర్యాంకు, శివ ప్రసాద్ ఎమ్మెస్సీ ఫిజిక్స్ 304 వ ర్యాంకు, వాసు మాస్టర్ ఆఫ్ కమ్యూనికేషన్ జర్నలిజం 335 వ ర్యాంకు, కావ్య శ్రీ ఎమ్మెస్సీ స్టాటిస్టిక్స్ 345 వ ర్యాంకు, శ్వేత ఎకనామిక్స్ 353 వ ర్యాంకు, నాగరాజు ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్ 387 వ ర్యాంకు, జయలక్ష్మి రాజనీతి శాస్త్రం 491 వ ర్యాంకు, స్నేహ ఎమ్మెస్సీ జువాలజీ 533 వ ర్యాంకు, పరశురాముడు మాస్టర్ ఆఫ్ కమ్యూనికేషన్ జర్నలిజం 539 వ ర్యాంకు, హరికృష్ణ







ఎమ్మెస్సీ బాటనీ 1221 వ ర్యాంకు, వివిధ సబ్జెక్టులలో కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్ లోర్యాంకులు సాధించారని కళాశాల కెరీర్ గైడెన్స్ సెల్ ఇంచార్జ్ డాక్టర్ ఆనంద్ దుర్గాప్రసాద్‌లు తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీనివా సరెడ్డి, ఇందిరా, అకాడమిక్ కోఆర్డినేటర్ నర్సిం హ, అధ్యాపకులు, విద్యార్థులు సాధించిన ర్యాంకులకు హర్షం వ్యక్తం చేశారు.

## వరుస బైక్ దొంగతనాలను చేదించిన చందానగర్ పోలీసులు... ఇద్దరు నిందితుల అరెస్ట్

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :** కేవలం జల్సాలకు అలవాటు పడి సులువుగా డబ్బు సంపాదించడానికి దొంగతనాలను ప్రవృత్తిగా మార్చుకున్న ఇద్దరు పాత నేరస్తులను చందానగర్ పోలీసు అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు మియాపూర్ ఏసిపి శ్రీనివాస్ కుమార్ వివరాలను వెల్లడిస్తూ...వరుస బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న బీరంగూడకు చెందిన పాత నేరస్తుడయిన తూర్పాటి సాయి కుమార్(21), సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ ప్రాంతానికి చెందిన మన్నే సాయి కిరణ్(19) లను చందానగర్ పోలీస్ స్టేషన్ నేర పరిశోధన సిబ్బంది నిఘా మరియు సిసి కెమెరాలు, ఇతర ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన పద్ధతుల ఆధారాల ద్వారా గుర్తించి వారిని పట్టుకొని తమదైన శైలిలో విచారించగా సదరు నేరస్తులు తాము చేసిన నేరాలను, బైకు దొంగతనాల కేసులను అంగీకరించడం జరిగిందన్నారు. చందానగర్, మియాపూర్, కూకట్ పల్లి, కెపిహెచ్బి కాలనీ, గచ్చిబౌలి, సంగారెడ్డి టౌన్ తదితర పోలీస్ స్టేషన్ల పరిధిలలో పలు మోటార్ సైకిళ్ళు దొంగిలించినట్టు వారు అంగీకరించడం జరిగిందని తెలిపారు. ఈనెల 10వ తేదీన మధ్యాహ్నం 12 గంటల సమయంలో చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధి పాపిరెడ్డి కాలనీలో అనుమానాస్పద స్థితిలో సంచరిస్తున్న వారిరువురిని అదుపులోకి తీసుకొని తమదైన శైలిలో విచారించగా తూర్పాటి సాయికుమార్, మన్నె సాయికిరణ్ లు ఇప్పటివరకు 14 మోటార్ సైకిళ్ళు మరియు రాత్రి వేళల్లో ఇళ్ల దొంగతనం కేసులను ఒప్పుకోవడం జరిగిందన్నారు. చందానగర్ పోలీసు అధికారులు నిందితుల వద్దనుండి ఒక హీరో గ్లామర్ మోటార్



బైక్, షైన్ , యమహా బైక్, డియో బైక్, ఆక్టివా స్కూటి, ఎన్ఎస్ -160 బైక్, డీలక్స్ బైక్, రెండు ఫాషన్ ప్రొ బైకులు, రెండు ఫాషన్ ప్లస్ బైకులు, మూడు స్ప్లెండర్ బైకులను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఇందులో చందానగర్ పి.ఎస్ కు సంబందించిన 6 బైక్స్ ఉన్నట్లు పోలీసు అధికారులు తెలిపారు. కాగా వీరిని గురువారం న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టి రిమాండ్ కు తరలించినట్లు మియాపూర్ ఏసిపి శ్రీనివాస్ కుమార్ తెలియజేశారు. చందానగర్ డిఐ భాస్కర్ పర్యవేక్షణలో ఎస్సై నర్సింహారెడ్డి హెడ్ కానిస్టేబుళ్ళు శ్రీనివాస్ రెడ్డి, సాదిక్ అలీ, కానిస్టేబుళ్ళు బుచ్చి రెడ్డి, ప్రభాకర్, విట్టలయ్యలు విశేషంగా కృషి చేసి బైక్ దొంగలను పట్టుకున్నందుకుని ప్రత్యేకంగా అభిలాందించడం జరుగుతుందని తెలిపారు.

## వైకుంఠధామాలను సుందరీకరిస్తాం

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :** నియోజకవర్గంలోని వైకుంఠధామాలను సుందరీకరణకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ అన్నారు. శుక్రవారం చింతల్ డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్ స్మశాన వాటికలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక కాలనీ ప్రజలు ఎమ్మెల్యే వివేకానంద ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కుత్బుల్లాపూర్ నియోజకవ ర్గంలోని పలు వైకుంఠధామాలను కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. రానున్న రోజులలో నియోజక వర్గంలోని అన్ని స్మశాన వాటికలను అభివృద్ధిపరిచి కాలనీవాసులకు అందుబాటులోకి తెస్తామన్నారు. ముఖ్యంగా వైకుంఠధామాలలో స్నానపు గదులు, నీటి సమస్య తదితర మౌలిక సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు దేగా కృష్ణమూర్తి, చింతల్, భగత్ సింగ్ నగర్, రంగ నగర్, స్టార్ లైట్ అపార్ట్మెంట్స్, స్ఫూర్తి నగర్, ఆదర్శ నగర్, వైఎంఎస్ కాలనీ, సాయి కాలనీ, శివనగర్ కాలనీ తదితర సంక్షేమ సంఘాల నాయకులు, సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**శంకర్ పల్లి సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** ఉపాధ్యాయుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని చేవెళ్ల ఎమ్మెల్యే కాల యాదయ్య పేర్కొన్నారు. శంకర్ పల్లి మండలం మహాలింగాపురం గ్రామంలోని సిఎంఆర్ గార్డెన్ లో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఇన్చార్జి మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాల యాదయ్య మాట్లాడుతూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పై తనకు పూర్తిగా అవగాహన ఉందని హెల్త్ కార్డులు పెండింగ్లో ఉన్న డిఏల గురించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. పది సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయుల ప్రమోషన్లు మరియు బదిలీలు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, శంకర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, శంకర్పల్లి సొసైటీ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి, ఇన్చార్జి ఎంపీడీవో గోపాలకృష్ణ మరియు ఉపాధ్యాయ సంఘం పాల్గొన్నారు.

